తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
19 జూలై 2026
పేజీలు : 8
Follow :

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలులో
# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

✧ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
✧ గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు
✧ ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

పెద్దపల్లి,జూలై 18(జనంసాక్షి) : ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ లిరాంరెడ్డిలి, అదనపు కలెక్టర్లు లిబి. శ్రీరాములులి,లిజె. అరుణ శ్రీలిలిలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు.అలాగే గురుకులాలు, సంక్షేమ, గిరిజన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,మోడల్ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారానికి సంబంధించిన 50 శాతం నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు.ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను



తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపాధి కల్పన కార్యాలయం, వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసే అన్ని ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రిజర్వేషన్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేసి,అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలిలికింద ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, నిబంధనల ప్రకారం సత్వర విచారణ నిర్వహించి ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమం, జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు,కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, ఆర్డీవోలు,బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్, ఏసిపి రమేష్ ,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# రూ. 2.55 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

- ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టిక ఆహారం
- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడులు
- కాంగ్రెస్ హయంలో విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం
- సర్కారు బడుల్లో గణనీయమైన ఫలితాలు
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు

పెద్దపల్లి,జూలై 18(జనంసాక్షి) :
పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, నిట్టూరు, తుర్కల మద్దికుంట, బొంపల్లి, రాగినేడు మరియు అప్పన్నపేట గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2.55 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో స్థానిక నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం పెద్దకల్వల గ్రామంలో నూతనంగా 5 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు ప్రారంభం మరియు బొంపెల్లి గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి తెనుగుపల్లి వరకు 50 లక్షల రూపాయలతో బి.టి రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మరియు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం కావడం జరిగిందని అలాగే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పెద్దకల్వల గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో మిగతా 2లో



# 20వ తేదీ నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18 : జనం సాక్షి**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు వేయడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. కీలక అంశాలపై ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం ఉండడంతో ఈ నెల 20న జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు.



# ఫార్మా అండ్ బయోలాజిక్స్ రంగంలో ప్రొడక్షన్ కెమిస్ట్‌లకు ఉచిత శిక్షణ

– శిక్షణ అనంతరం ఉద్యోగం :

– డి కల్పన. జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి

పెద్దపల్లి,జూలై 18(జనంసాక్షి) : ఫార్మా మరియు బయోలాజిక్స్ రంగంలో ప్రొడక్షన్, కెమిస్ట్ ఫర్ ఫార్మా"బయోలజిక్స్ పేరుతో 3 నెలల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ విజయవాడలో పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమానికి బి ఎస్సీ,కెమిస్ట్రీ, ఎం ఎస్ సి కెమిస్ట్రీ,ఎం ఎస్ సి ఆర్గానిక్ కెమిస్ట్రీ,ఎం ఎస్ సి అనలిటికల్ కెమిస్ట్రీ, డిప్లొమా ఇన్ కెమికల్ ఇంజినీరింగ్,బి టెక్ కెమికల్ ఇంజినీరింగ్, ఎం టెక్,కెమికల్ ఇంజినీరింగ్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ప్రతి బ్యాచ్‌లో 35 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించనున్నారు.

**శిక్షణ బ్యాచ్‌ల వివరాలు:**

బ్యాచ్--1: 25 జూలై 2026 నుండి 23 అక్టోబర్ 2026 వరకు

బ్యాచ్--2: 14 అక్టోబర్ 2026 నుండి 12 జనవరి 2027 వరకు

బ్యాచ్--3: 24 అక్టోబర్ 2026 నుండి 22 జనవరి 2027 వరకు

బ్యాచ్--4: 13 జనవరి 2027 నుండి 13 ఏప్రిల్ 2027 వరకు

శిక్షణ కాలంలో ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం అందించబడుతుందని తెలిపారు.అలాగే శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు నెలకు రూ.18,000 నుండి రూ.24,000 వరకు వేతనంతో ఉద్యోగం కల్పించబడుతుందని పేర్కొన్నారు.

మొదటి బ్యాచ్ (25 జూలై 2026) కోసం 35 మందిని ఎంపిక చేయడానికి ముందుగా 100 మంది అర్హులైన అభ్యర్థులకు అర్హత పరీక్ష (అసెస్మెంట్) నిర్వహించనున్నట్లు తెలిపారు.

అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు తమ కళాశాలల్లోని అర్హులైన విద్యార్థులను ఈ కార్యక్రమానికి ప్రోత్సహించి వారి వివరాలను వెంటనే పంపించాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన కోరారు..

# రూ. 2.55 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 19 లక్షలు, నిట్టూరు గ్రామ పాఠశాలకు రూ. 45 లక్షలు, తుర్కల మద్దికుంట గ్రామానికి రూ. 48 లక్షలు, బొంపల్లి గ్రామానికి రూ.25 లక్షలు, రాగినేడు గ్రామానికి రూ. 58 లక్షలు, అప్పన్నపేట గ్రామానికి రూ. 60.50 లక్షల నిధులను వెచ్చించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలం మరియు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ.5.70 కోట్లను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అందులో చదివే విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లా విద్య రంగంలో టాప్ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ బడులు బలోపేతమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెరగాలని కృషి చేశారు.మధ్యాహ్నం భోజనం తో పాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారులు, గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపిన మాక్ పోలింగ్

**- ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలు**

**- నిజమైన ఎన్నికల తరహాలో పోలింగ్, కౌంటింగ్‌పై అవగాహన**





సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) :

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యతను పెంపొందించే లక్ష్యంతో సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను నిజమైన ఎన్నికల మాదిరిగా నిర్వహించారు.ఓ వైపు పాఠశాల విద్యార్థి నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రక్రియ చేపట్టగా,మరోవైపు శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల తరహాలో పోలింగ్,ఓటింగ్,కౌంటింగ్ విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం విశేషంగా నిలిచింది.పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, రహస్య ఓటింగ్,బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయడం,అనంతరం ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్వహించే విధానాన్ని అనుసరిస్తూ నిర్వహించారు. హెడ్‌బాయ్,హెడ్‌గర్ల్ పదవులకు మొత్తం 18 మంది విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేయగా,పరిశీలనలో 3 నామినేషన్లు తిరస్కరించారు.అనంతరం ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో, తుది పోటీలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. వారికి ప్రత్యేక ఎన్నికల గుర్తులు కేటాయించి బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటింగ్ నిర్వహించారు.పాఠశాల విద్యార్థులందరూ ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ,ఓటు విలువపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన,క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి మొత్తం ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగా,ఈ వినూత్న కార్యక్రమాన్ని తల్లిదండ్రులు,విద్యావేత్తలు అభినందించారు.విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై ఆచరణాత్మక అవగాహన కల్పించిన ఈ మాక్ పోలింగ్ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

## జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్





**సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) :**

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు.క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్,కుటుంబ తగాదాలు,డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన దాదాపు కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హొన్నాల రవీందర్,, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు ఆవుల శివకృష్ణ,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు,న్యాయవాదులు బోయిని భూమయ్య,పెగడ శ్యాం సుందర్,మల్యాల కరుణాకర్,అంబాల నర్సయ్య,మాదూరి పృథ్వీ,వేముల స్నేహ,పోలీస్ సిబ్బంది,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయి

**- చర్యలు మాత్రం శూన్యం**

**- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు దళిత సంఘాల నేతల ఆవేదన**

సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) : ఎస్సీ ఎస్టీలపై రోజురోజుకు దాడులు, కుల వివక్ష పెరిగిపోతున్న, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యమని అంబేద్కర్ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య రివ్యూ సమావేశానికి హాజరుకాగా, సమావేశంలో దళిత సంఘాల నేతలు పలు ఆసక్తికర అభ్యంతరకర వాక్యాలు చేశారు. స్వయంగా ఒక జిల్లాకు అన్ని తానై వ్యవహరిస్తున్న అధికారే ఎస్సీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకువెళ్లారు. మండలంలోని మంచి గ్రామంలో ముఖ్య కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే సందర్భంలో అక్కడ జరిగిన కుల వివక్ష, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు జెండా ధ్వంసం తో పాటు కొంతమంది జండా గద్దెను పోల్చిన ఇతర కులాల నేతలపై ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు లేవని, విమర్శించారు.అంతేకాకుండా ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా దళిత మహిళల పట్ల కుల వివక్షత చూపుతూ దాదాపు బోనం ఎత్తుకున్న మహిళలు 8 గంటలు నిలుచున్న కానీ ఆలయంలో ప్రవేశించకుండా అడ్డుకున్న గౌడ కులస్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతు,తూ మంత్రంగా ఎఫ్ ఐ ఆర్ చేసి స్టేషన్ బెయిల్ ఇవ్వడం ఇంతవరకు సమంజసమని, దళిత సంఘాల నేతలు సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లగా, సంబంధిత పోలీసు అధికారులకు సూచించడం జరిగిపోయిందని తెలిపారు. అంతేకాకుండా ఎలిగేడు మండలంలో గతంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిని అక్కడి దళితులకు ఇవ్వగా అట్టి స్థలాలను దళితులకు ఇవ్వకుండా గోదాములు నిర్మాణం చేయడం ఎంతవరకు సమంజసం అని సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి సంఘటన వెనక ఉన్నటువంటి ముఖ్య రాజకీయ నేత, జోక్యం భరించలేకపోతున్నామని



సమావేశంలో దళిత సంఘాల నేతలు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆ ముఖ్య నేతతో పాటు జిల్లా అధికారులు కుమ్మక్కై ముఖ్యంగా ఎస్సీ మాదిగ సామాజిక వర్గాన్ని అణిచివేసే ధోరణి అవలంబిస్తున్నారన్న విమర్శలు సమావేశంలో అంబేద్కర్ సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయటమే కాకుండా, దళిత ఎస్సి ఎస్టి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నటువంటి, రాజకీయ, ప్రభుత్వ అధికారుల తీరుతనులపై సమావేశంలో పలు విమర్శలు తలెత్తాయి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీనియర్ నేతలు మామిడిపల్లి బాపయ్య, కోటగిరి పాపయ్య, బొంకూరి మధు,సంకనపల్లి లక్ష్మయ్య తో పాటు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాల నాయకులు హాజరై తమ సమస్యలపై ఏకరువు పెట్టారు.అధికారం చేతిలో ఉంది కదా అని అన్ని

## అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీ కై దరఖాస్తుల ఆహ్వానం

**- మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య**

సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) : మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ బాలికల టీజీ ఎంఎస్ గర్రెపల్లి బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ పోస్ట్ భర్తీ చేయుటకై ఆసక్తిగల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు.సుల్తానాబాద్ మండలానికి చెందిన 7 వ తరగతి ఉత్తీర్ణత కలిగి,25 నుండి 55 సంవత్సరాల వయసు గల జనరల్ మహిళా అభ్యర్థులు 19, నుండి 23.07.2026 సాయంత్రం లోగా టీ.జీ ఎంఎస్ గర్రెపల్లి పాఠశాలలో తమ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాల కొరకు టీజీ ఎమ్మెస్ గర్రెపల్లి పాఠశాల ప్రిన్సిపాల్,గోల్డీ బల్బీర్ కౌర్ సెల్ నెంబర్ 9397034734 నందు సంప్రదించాలని కోరారు.

## హుస్సేన్‌నగర్ ప్రభుత్వ బడికి పూర్వ వైభవం

◆18 నుంచి 102కు చేరిన విద్యార్థుల సంఖ్య



**సిరికొండ, జూలై 18 (జనం సాక్షి) :** సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఒకప్పుడు కేవలం 18 మంది విద్యార్థులతో కొనసాగిన పాఠశాలలో ప్రస్తుతం 102 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల బస్సులు ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించేలా గ్రామ సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ రమేష్, వార్డ్ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. ప్రభుత్వ పాఠశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, తల్లిదండ్రులను ప్రోత్సహించిన ఫలితం గానే ఈ విజయాన్ని సాధించామని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ రమేష్, వార్డ్ సభ్యులతో పాటు ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదలపై చర్చించారు. ఈ సమావేశంలో నూతన లిలిపేరెంట్స్ కమిటీ (ఎస్ఎంసీ)లిలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## అనుమతి లేకుండా మద్యం విక్రయాలు

◆ లక్ష్మీ మెస్‌పై ఎక్సైజ్ శాఖ దాడి,

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 18 (జనం సాక్షి):** కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి



ముకుంద్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న లక్ష్మీ మెస్‌లో అనుమతి లేకుండా మద్యం తాగిస్తూ, అక్రమంగా మెస్ నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు.తనిఖీల సందర్భంగా మద్యం విక్రయాలు, వినియోగానికి సంబంధించి నిబంధనలను ఉల్లంఘించి నట్లు ప్రాథమి కంగా గుర్తించిన అధికారులు సంబంధిత వివరాలను నమోదు చేసి, చట్టపరమైన చర్యలకు ఉపక్ర మించారు. జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలు, అనధికార బార్లు, మెస్‌లు మరియు ఇతర ప్రదేశాల్లో మద్యం తాగించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఐదు గ్రామాల్లో 100 శాతం ఎన్యూమరేషన్ పూర్తి

◆ బీఎల్‌వోల కృషి అమోఘం ◆ అభినందించిన తహసీల్దార్ రవీందర్ రావు



**సిరికొండ, జూలై 18 (జనం సాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎన్యూమరేషన్) కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్, పోతునూర్, మైలారం, రామచంద్రపల్లి తండా, పిసరాగుట్ట తండా గ్రామాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసినట్లు తహసీల్దార్ రవీందర్ రావు తెలిపారు.మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 86 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని, మిగిలిన గ్రా మాల్లో కూడా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తు న్నారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలో 100 శా తం ఎన్యూమరేషన్ పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపా రు.ఈ సందర్భంగా 100 శాతం ఎన్యూమరేషన్ పూర్తి చేసిన చిన్న వాల్గొట్, పోతునూర్, మై లారం, రామ చంద్రపల్లి తండా, పిసరాగుట్ట తండా గ్రామాల బీఎల్‌వోల కృషి అమోఘమని తహసీల్దార్ రవీందర్ రావు అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన గ్రామాల బీఎల్‌వోలు కూడా ఎన్యూ మరేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ఓటర్లు తమ వివరాలను ధృవీకరించుకుని సంబంధిత బీఎల్‌వోలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆపదలో ఆపన్నహస్తం

◆ ఆపరేషన్ కోసం రక్తదానం చేసిన హరీష్, శ్రావణ్

**కామారెడ్డి, ప్రతినిధిజూలై 18 (జనం సాక్షి):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్ రియల్ గ్రామానికి చెందిన మద్దికుంట నరసవ్వకు అత్యవసర శస్త్రచికిత్స (ఆపరేషన్) కోసం రక్తం అవసరమవడంతో యువకులు హరీష్, శ్రావణ్ మానవత్వాన్ని చాటుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.వైద్యులు అత్యవసరంగా రక్తం అవసరమని సూచించడంతో సమాచారం అందుకున్న హరీష్, శ్రావణ్ వెంటనే స్పందించి ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు. వారి సేవాభావం కారణంగా నరసవ్వకు సమయానికి రక్తం అందడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు హరీష్, శ్రావణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడం ద్వా రా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వారు కోరారు.స్థానికులు కూడా హరీష్, శ్రావణ్‌ల సేవాస్ఫూర్తిని అభినం దిస్తూ, యువత ఇలాంటి సామాజిక సేవా కార్య క్రమాల్లో ముందుండి పాల్గొనడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. రక్తదానం మహాదానమని, అత్యవసర సమయాల్లో ఇలాంటి దాతల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.

## కేంద్రంలో ఎంపీ అరవింద్ నిర్వహించిన రణభేరి

# అట్టర్ ఫ్లాప్ షో

◆నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18: జనం సాక్షి:** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎం పీ ధర్మపురి అరవింద్ విద్యార్థులను రెచ్చగొట్టి నిర్వహించిన రణభేరి అట్టర్ ఫ్లాప షో అని నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామ కృష్ణ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ... నిజావ ాబాద్ జిల్లాలో ఎంపీ అరవింద్ నిర్వహిం చిన 'రణభేరి' కార్యక్రమం ఒక అట్టర్ ఫ్లాప్ షో. అది ప్రజల కోసం పెట్టిన రణభేరి కాదు 'అరవింద్ గత ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చి పసుపు బోర్డు తెస్తానని రైతులను మోసం చేశారు. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిజామాబాద్ పసుపు రైతులకు జరిగిన న్యాయం ఏంటి? బోర్డు పేరుతో కాలయాపన చేయడం తప్ప, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో మీరు పూర్తిగా విఫలమయా ్యరు."నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవ ర్గానికి ఎంపీగా మీరు తెచ్చిన నిధులు ఎన్ని? కేంద్రం నుంచి జిల్లాకు సాధించిన ప్రత్యేక నిధులు లేదా ప్రాజెక్టులు ఏమైనా ఉన్నా యా? స్థానిక సమస్యలను గాలికొదిలేసి, కేవలం ప్రతిప క్షాలపై, స్థానిక నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయడమే మీ రణభేరి ముఖ్య ఉద్దేశమా?"నిజామాబాద్ జిల్లా ప్రశాంతతకు మారుపేరు. ఇక్కడ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడు పుకోవాలని చూస్తే ప్రజలు ఊరుకోరు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఎక్కడా కనిపించలేదు."ఇప్పటికైనా అరవింద్ అబద్ధాలు ప్రచారం చేయడం ఆపా ాలి.'మాకు కూడా ఒరేయ్ గుండుగా,అరే య్ బట్టబాస్,ఒరేయ్ అరవింద్ అని మా ట్లాడటం వచ్చు కానీ దివంగత నేతడి శ్రీ ని వాస్ శిష్యరికంలో ఎదిగిన మాకు విలు వ లతో కూడిన సంస్కారం అలవర్చుకున్నాం.

## బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 18( జనం సాక్షి ):** కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో సమావేశమై ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రతి పోలీసు అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి చట్టపరంగా వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా విధులు నిర్వహించాలని, బాధితులకు న్యాయం చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు, చిన్నారుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అధికా రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆకాంక్షించారు. జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచే విధంగా ప్రతి అధికారి కర్తవ్య నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరచాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

◆ 13వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు

◆ పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



**కామారెడ్డి ప్రతినిధి జులై 18 (జనం సాక్షి ):**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టెక్రియాల్ గ్రామంలోచిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య ఎంతో అవసరమని 13వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు అన్నారు. వార్డు పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పునాది వంటివని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి చిన్నారికి సక్రమంగా అందేలా అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపం తలెత్తకుండా తల్లిదండ్రులు కూడా అంగన్వాడి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.యూనిఫాంల పంపిణీతో చిన్నారుల్లో ఆనందం వెల్లివిరిసిందని, విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీచర్లు, ఆశా కార్యకర్తలు, వార్డు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమగ్ర చర్యలు

పిహెచ్‌సీ వైద్యాధికారులతో డీఎంహెచ్‌ఓ డాక్టర్ జె. వెంకట్ వీడియో కాన్ఫరెన్స్



**కామారెడ్డి ప్రతినిధి జులై 18 (జనం సాక్షి)** సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య కార్యక్రమాల సమర్థవంతమైన అమలు మరియు క్షేత్రస్థాయి ఆరోగ్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకట్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు మరియు ఏఎన్‌ఎంల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం, డయేరియా మరియు ఇతర సీజనల్ వ్యాధుల కేసులను ప్రారంభ దశలోనే గుర్తించాలని ఆదేశించారు. గుర్తించిన కేసులకు వెంటనే చికిత్స అందించడంతో పాటు అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలి. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని డీఎంహెచ్‌ఓ ఆదేశించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు మత పెద్దలు, కుల పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ సురక్షితమైనదని, బాలికలు మరియు మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఇది ఎంతో ఉపయోగకరమని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన బాలికకు వ్యాక్సినేషన్ అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఇందల్వాయిలలో శ్రీ జగన్నాథ రథయాత్ర ప్రారంభం

**శ్రీ జగన్నాథ రథయాత్రకు భారీగా భక్తుల హాజరు**

**భక్తులు సంయమనం పాటించాలి**

**రథయాత్రకు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు**

**రథయాత్రను ప్రారంభించిన సర్పంచ్ లోకాని గంగామని విడిసి ఇందల్వాయి విడిసి సభ్యులు**



**ఇందల్వాయి (గ్రామం( జనం సాక్షి)** ఇస్కాన్ కంటెశ్వర్ వారి ఆధ్వర్యంలో ఇందల్వాయి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను శనివారం మధ్యాహ్నం గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారం,గ్రామ అభివృద్ధి కమిటీ,రథయాత్ర కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ రథయాత్రకు వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు హాజరయ్యారు. శ్రీ జగన్నాథ రథ స్వామిని ప్రతాన్ని లాగుతూ హరే రామ హరే కృష్ణ అంటూ కృష్ణ జపం చేస్తూ డప్పు వాయిద్యాలతో నోకియాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పారు. సంవత్సరానికి ఒకసారి జరిపే ఈ జగన్నాథ రథయాత్ర ఉత్సవాన్ని ప్రజలు జగన్నాథ స్వామి ఆశీస్సులు పొంది స్వామివారి ప్రసాదం తీసుకోవాలని సూచించారు. స్థానిక ఎస్సై బి సుమలత ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.రథయాత్రకు వచ్చిన. రథయాత్ర పూర్తయినా అనంతరం గంగపుత్ర ఫంక్షన్ హాల్ లో భోజన భోజనాల ఏర్పాటు చేయడం తెలిపారు. దీనిని భక్తులందరూ గమనించాలని కోరారు.

# విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే సహించేది లేదు

**కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తాం**

**నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18: జనం సాక్షి** శుక్రవారం స్థానిక ఎంపీ అరవింద్ , వారి ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.ఇది ఎంతవరకు సమంజసం, ప్రజలు మీ యొక్క చేష్టలను గమనిస్తున్నారు,మా పార్టీ ఇచ్చిన హామీలను అంచెలంచలుగా నెరవేరుస్తుంటే,గత ప్రభుత్వం చేసిన అప్పులను దిగమింగుకుని రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడ్డనప్పటికీ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 2సంవత్సరాల 6నెలలో 65వేల నుండి 70వేల వరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా సీఎం రేవంత్ రెడ్డిది, అదేవిధంగా పేద ప్రజలకు నియోజక వర్గానికి 3500 ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఆరోగ్య శ్రీ 5లక్షల నుండి 10లక్షల వరకు పెంచాం ఈ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఈ బీజేపీ వాళ్ళకి కనిపించట్లేదా అని ప్రశ్నిస్తున్నా?,అదే విధం గా రాష్ట్ర ముఖ్యమంత్రికి క్రీడల పట్ల ఎంతో ఆసక్తి ఉందని, విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించేవిధంగా కృషి చేస్తా ఉంటే అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారన్నారు.మీ పార్టీ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నా మీరు దాదాపు 12సంవత్సరాలలో ఎంత మంది విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారని మిమ్మల్ని ప్రశ్నిస్తున్న?స్థానిక ఎంపీ అర్వింద్ గెలిచి 7సంవత్సరాలలో సంవత్సరానికి 36,832 ఉద్యోగాలు రావాలి 7సంవత్సరాలలో 2,57,826ఉద్యోగాలు రావాలా మరి ఏ ఒక్క విద్యార్థికి గానీ నిరుద్యోగికి గానీ ఉద్యోగం ఇప్పారా?మరి ఆ ఉద్యోగాలు ఎటు పోయాయి మేము కూడా మీలాగా విద్యార్థులను రెచ్చగొట్టాల, మీ ఇళ్ల ముందు ధర్నాలు చేయాలా ఎంపీ, మీకు తెలుసు నీట్ పేపర్ లీకేజీ అయితే కొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత తీస్కొని రాజీనామా చేయించలేని మీరు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు పెంచి సామాన్య జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని ఇవన్నీ మరిచి మా ప్రభుత్వంపై విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే ఇష్టం వచ్చి న్నట్లు మాట్లాడ్తున్నారని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని,ఆర్మూర్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి పేదలకు 15ఇళ్ళు, 1రూపాయికే వైద్యం అందిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఎంత మంది పేదలకు ఇండ్లు కట్టించారో చెప్పాలని, లేకపోతే ఆ ప్రజలే నీ ఇళ్ళు ముట్టడిస్తారన్నారు.ఎంపీ అర్వింద్ మీరు ఎంపీ గా ఉండి ఈ జిల్లాకు ఒక పరిశ్రమ ఐనా తీసుకువచ్చావా అని ప్రశ్నిం చారు.పరిశ్రమలు వస్తే విద్యార్థులకు ఉద్యో గాలు వస్తాయి కేంద్రంలో అధికారంలో వున్నది మీరే కదా ఏం చేసావ్ ఈ జిల్లాకు అన్నారు.ముఖ్యమంత్రి వారి మనువడు కోసం పూరీలు చేస్తే దాన్ని కూడా వక్రీక రించి మాట్లాడ్తునన్నారు.మరొకసారి మా ముఖ్యమంత్రి మీద గానీ రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.

# మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ



**కామారెడ్డి ప్రతినిధిజూలై 18 (జనం సాక్షి):**కామారెడ్డి పట్టణంలోని 48వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు.అనంతరం మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఉద్దేశించి మహిళలు పోస్ట్‌కార్డులపై తమ సందేశాలను రాసి పోస్టుబాక్స్‌లో వేశారు. అలాగే ప్రధానమంత్రి కార్యాలయం టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి మహిళా రిజర్వేషన్ అమలుపై తమ డిమాండ్‌ను తెలియజేశారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీ మహిళలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించి సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిడుగు మమత, మున్సిపల్ కౌన్సిలర్ రామ్‌శెట్టి హర్షిత, తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు రాణి, పంపరి లత, నిత్య, సుగుణ, కవిత, గీత, కాంగ్రెస్ యువ నాయకులు సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ తాహెర్‌తో పాటు కాలనీవాసి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా హక్కుల పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు.

# ఎల్‌నినో ముప్పు.. ప్రత్యామ్నాయ పంటలే రైతులకు శ్రీరామరక్ష

**వ్యవసాయ విస్తరణ అధికారి దేవేంద్ర సూచన**



**కామారెడ్డి, జూలై 18 (జనం సాక్షి):** ఈరోజు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టేక్రియాల్లో ఈరోజు రైతులకు సంబంధించిన అంశాలను వ్యవసాయ విస్తరణ అధికారి దేవేంద్ర మేడం మాట్లాడుతూ, భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని వ్యవసాయ విస్తరణ అధికారి దేవేంద్ర తెలిపారు. వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో నీటి లభ్యతపై ప్రభావం పడుతుందని, ఈ పరిస్థితుల్లో రైతులు సాంప్రదాయ అధిక నీటి అవసరమున్న పంటల కంటే తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం అత్యంత అవసరమన్నారు.

ముఖ్యంగా జొన్న, సజ్జ, రాగులు, పెసర, మినుము, కంది, నువ్వులు వంటి అరుతడి పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. రైతులు నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు.

అలాగే వర్షపు నీటిని సంరక్షించే చర్యలు, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులను వినియోగించడం ద్వారా నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచడం వల్ల నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండి పంటలు ప్రతికూల పరిస్థితులను తట్టుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపడితే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని, ప్రత్యామ్నాయ పంటల సాగు రైతులకు ఈ క్లిష్ట సమయంలో నిజమైన శ్రీరామరక్షగా నిలుస్తుందని వ్యవసాయ విస్తరణ అధికారి దేవేంద్ర పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ శంకర్రావు, రాజు పటేల్, సాయిలు, లక్ష్మి, మైసయ్య, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎదురెదురుగా బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

**నిజాంసాగర్, జూలై 18: జనం సాక్షి**

నిజాంసాగర్ మండలం బూర్గుల్ గ్రామానికి చెందిన కుమ్మరి రాజు తన కుమార్తె శ్రీవాణిని వైద్యం కోసం మొహమ్మద్‌నగర్ ఆస్పత్రికి తీసుకెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం, రాజు తన ద్విచక్ర వాహనం టూ16ఇఈ6425పై వస్తుండగా, ఔఊ-765ఆ జాతీయ రహదారిపై బాన్సువాడ నుంచి మొహమ్మద్‌నగర్ వైపు వస్తున్న టూ10ఇజ7388 నంబర్ గల మరో బైక్ ఎదురెదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కుమ్మరి రాజు, ఆయన కుమార్తె శ్రీవాణి, మరో బైక్ నడుపుతున్న అన్నాసాగర్ గ్రామానికి చెందిన పెద్దగోళ్ల సందీప్ తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై కుమ్మరి రాజు భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై జే. శివకుమార్ తెలిపారు.

# కేజీబీవీ బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం



సిరికొండ, జూలై 18 (జనం సాక్షి): సిరికొండ మండలం సర్పల్లి తండాలోని కేజీబీవీ బాలికల వసతి గృహంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.వైద్య బృందం వసతి గృహంలోని డార్మిటరీలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. వసతి గృహ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా గుర్తించారు. తాగునీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నీరు కలుషితంగా ఉన్నట్లు గుర్తించి, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు.అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, హెచ్‌బీ, మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేశారు. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా పరీక్షించారు.ఈ వైద్య శిబిరం ఆర్‌బీఎస్‌కే బృందం ఆధ్వర్యంలో నిర్వహించగా, వైద్యాధికారి డాక్టర్ అరవింద్, సూపర్వైజర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆర్‌బీఎస్‌కే బృంద సభ్యులు పాల్గొన్నారు. పెద్దవాల్గోట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరియు సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరంగల్ అపోలో రీచ్‌లో ఉచిత జనరల్ మెడిసిన్ మెగా ఆరోగ్య శిబిరం

## మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హుజూరాబాద్, జూలై 18 (జనంసాక్షి) :** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డా. ఎన్. రాజి రెడ్డి సేవలతో జూలై 21, 22, 23 తేదీలలో ప్రత్యేక ఉచిత జనరల్ మెడిసిన్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), థైరాయిడ్ వ్యాధులు, వైరల్ జ్వరాలు, సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు, సలహాలు, అవసరమైన చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరంలో భాగంగా సీబీపీ, రక్తంలో చక్కెర పరీక్ష, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, హెచ్‌బీఏ1సీ వంటి రక్త పరీక్షలపై 50శాతం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. మధుమేహం, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధులు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోయినా, నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కంటి చూపు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదముందని వైద్యులు సూచిస్తున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స పొందాలని సూచించారు. ఈ శిబిరం జూలై 21,22,23 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్?లో నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్: 94598 75555 సంప్రదించవచ్చని తెలిపారు.

# గంగారం లో తోటి మిత్రుల ఔదార్యం

**వీణవంక జూలై 18 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని గంగారం గ్రామానికి చెందిన తోటి మిత్రుడి భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తోటి మిత్రులు అండగా నిలిచి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.వీణవంక మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మడికొండ కోమల్ భార్య రజిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని తోటి మిత్రులు పదవ తరగతి 1997-98 క్లాస్మేట్స్ శనివారం వారి ఇంటికి వెళ్ళి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం తోపాటు రూ. 18116లు అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కోమల్ మిత్రులు ముత్యాల రవీందర్, నేరెళ్ళ సతీష్,పెద్ది విశ్వనాథ్ రెడ్డి, సత్యం,బి.తిరుపతి,ఎండి.ఉమర్, శ్యామల,ధనలక్ష్మీ,పద్మ,తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ లో అన్ని సదుపాయాలు కల్పిస్తాం..!

## ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



**మంథని, జూలై 18, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని బొక్కల వాగు కట్టపై ఏర్పాటు చేసిన మార్కెట్‌ను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లోని వ్యాపారులతో సమావేశమై వారికి అవసరమైన సౌకర్యాలపై చర్చించారు.ప్రజలకు, వ్యాపారులకు మరింత అనుకూలంగా ఉండేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. అలాగే మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను బయట వేయకుండా మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. స్వచ్ఛత, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు, వ్యాపారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# కామారెడ్డిలో టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ విజయగాథల పుస్తకావిష్కరణ

**కామారెడ్డి ప్రతినిధి జులై 18 (జనం సాక్షి)** హైదరాబాద్‌లోని తెలంగాణ షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలను ప్రతిబింబించే విజయగాథలు పుస్తకాన్ని నేడు ఘనంగా ఆవిష్కరించారు.ఈ పుస్తకాన్ని ఆశిష్ షాంగ్వాన్, చేతుల మీదుగా ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో విక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డిప్యూటీ కలెక్టర్ రవితేజ.పి. వెంకటేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (ఊఅఊఆ), మరియు దేవిదాస్, డైరెక్టర్, నిజామాబాద్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ పాల్గొన్నారు.ఈ పుస్తకంలో తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది వివిధ పోటీ పరీక్షల్లో విజయాలు సాధించిన అభ్యర్థుల స్ఫూర్తిదాయక విజయగాథలను పొందుపరిచారు. ఈ విజయగాథలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రేరణగా, మార్గదర్శకంగా నిలవడంతో పాటు, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ అందిస్తున్న నాణ్యమైన శిక్షణ, మార్గనిర్దేశం మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థుల అభివృద్ధికి సంస్థ చేస్తున్న విశేష కృషిని ప్రతిబింబిస్తున్నాయి.



# ఎట్టకేలకు బాధితుల పోరాట ఫలితమే ప్రభుత్వ ఖాతాలోకి సీలింగ్ భూములు

**జగిత్యాల బ్యూరో జూలై 18 (జనం సాక్షి)** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం రామ్ సాగర్ గ్రామంలోని సీలింగ్ భూముల వ్యవహారంలో జిల్లా కలెక్టర్ చొరవతో ఆ భూములు ప్రభుత్వ ఖాతాలోకి చేరిపోయాయి. గ్రామ సర్పంచ్ తో కలిసి బాధితులు కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టింది విచారణలో సర్వేనంబర్ 545లో 11. 26 ఎకరాలు సర్వేనెంబర్ 551 లో 11 ఎకరాల భూములు భూ పరిమితి (సీలింగ్ )చట్టం కింద ప్రభుత్వానికి సంక్రమించినవేనని తేలింది అనంతరం జరిగిన మ్యుటేషన్లు రిజిస్ట్రేషన్లు చట్టబద్ధం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ భూములను ప్రభుత్వ ఖాతాలో నమోదు చేసి స్వాధీనం చేసుకోవాలని జూలై 7న ఉత్తర్వులు జారీ చేస్తూ కొడిమ్యాల ఎమ్మార్వో ను జిల్లా కలెక్టర్ ఆదేశించడం సంచలనంగా మారింది.

**రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్లు చెల్లవు**

పొనుగోటి కృష్ణారావు, గోలి అనిత ,పొనుగోటి హరీష్ , నరేష్, బొడ్ల సతీష్, బొడ్ల ఉమాదేవి పేర్ల పై 2018 నుంచి 2025 మధ్య జరిగిన మ్యుటేషన్లు రిజిస్ట్రేషన్లు చట్టబద్ధం కావని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నిర్ధారించారు. అంతేకాకుండా వీరి పేర్లను రెవెన్యూ రికార్డులు, భూభారతి నమోదుల నుంచి తొలగించి మొత్తం భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు నమోదు చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా అధికారిక రికార్డులో ప్రభుత్వ భూములేనని ఉన్నప్పటికీ మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలు ,రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయని ప్రజల్లో చర్చ సాగుతుంది. అప్పటి రెవిన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు దుర్వినియోగానికి పాల్పడ్డారా ప్రభుత్వ భూములు ప్రైవేట్ చేతుల్లోకి ఎలా వెళ్లాయి? అన్న అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ శాఖ ఏఈ గా స్వామి బాధ్యతల స్వీకరణ

**కమాన్ పూర్, జూలై 18, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల విద్యుత్ శాఖ టీజీ ఎన్పీడీసీఎల్ ఏఈ గా తూర్పాటి స్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం కమాన్ పూర్ విద్యుత్ శాఖ ఏఈ గా పనిచేసిన అశోక్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గం లోని గోడిసెల ప్రాంతానికి బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో గోదావరిఖని వెస్ట్ సెక్షన్ లో సబ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న తూర్పాటి స్వామి పదోన్నతి పై కమాన్ పూర్ విద్యుత్ శాఖ ఏఈ గా రావడం జరిగింది. వచ్చి రాగానే కొత్త ఏఈ స్వామి శనివారం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, విద్యుత్ సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ.. అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ముస్తాబాద్ జులై 18 (జనం సాక్షి )** భార్య,కొడుకులు ఏకమై తండ్రిని హతమార్చిన సంఘటన ముస్తాబాద్ మండలం కేంద్రము కెసిఆర్ కాలనిలో చోటు చేసుకుంది. ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం ముస్తా బాద్ మండలము కెసిఆర్ కాలనిలో మహమ్మద్ షాదుల్ నిత్యం మద్యం



సేవించి ఇంటికి వచ్చి తన భార్య,కొడుకును వేదిస్తుండగా,వేధింపులు భరించలేక భార్య కొడుకులు ఎలాగైనా షాదుల్ ను హతమార్చాలని నిర్ణయించుకొని భార్య,కొడుకులు పథకం ప్రకారం గురువారం మధ్యాహ్నం మద్యం సేవించి వచ్చిన షాదుల్ ను కొడుకు అస్రఫిన్ క్రికెట్ బ్యాట్ తో,భార్య ఐరన్ పైప్ తో మెడపై కొట్టగా తీవ్ర గాయాలపాలైన షాదుల్ ను హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా శుక్రవారం రాత్రి గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ షాదుల్ మృతి చెందాడు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూలర్ సిఐ నాగేశ్వరావు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఎస్ఐ జ్యోతి తెలిపారు.

# 18వ ఈషా గ్రామోత్సవ వేడుకలు - 2026 పురుషుల వాలీబాల్ - మహిళల త్రోబాల్ పోటీలు

**మానకొండూర్, జూలై 18 (జనంసాక్షి) :** 18వ ఈషా గ్రామోత్సవ వేడుకలు – 2026 సందర్భంగా నిర్వహిస్తున్న పురుషుల వాలీబాల్ , మహిళల త్రోబాల్ పోటీలను కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోని శనివారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యం, ఐక్యత , సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈషా ఫౌండేషన్ క్రీడా మహోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ జిల్లా అటవీ శాఖ అధికారి సిరికొండ సత్యనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీలత లు హాజరై మాట్లాడుతూ ... కరీంనగర్, గ్రామీణ క్రీడల ప్రాముఖ్యతను వివరించి, యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా యువతకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందిస్తూ, నిజాయితీ, నిష్పక్షపాతత, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులందరూ జ్యోతి ప్రజ్వలన నిర్వహించి, క్రీడాకారులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశాలను అందించారు. తదుపరి



క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో, నిష్పక్షపాతంగా పోటీల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే ఈషా గ్రామోత్సవం లక్ష్యాన్ని ఈ విశేష పాల్గొనడం ప్రతిబింబించింది. వివిధ గ్రామాల నుండి విచ్చేసిన జట్లు ఉత్సాహంగా పాల్గొనడంతో క్రీడా ప్రాంగణం సందడిగా మారింది. గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికితీసి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలనే ఈషా గ్రామోత్సవం లక్ష్యాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి లక్ష్మణ్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు డి. రాధాకృష్ణారెడ్డి, మానకొండూరు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వర్షిని, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బోయినపల్లిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడిగాలి పర్యటన

### పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం ?

### మహిళా సంఘ భవనాలు, గిడ్డంగి, బస్సు సర్వీసు ప్రారంభం

బోయినపల్లి,18 (జనంసాక్షి)

చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం బోయినపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని మల్కాపూర్, అనంతపల్లి, కోరెం, స్తంభంపల్లి, విలాసాగర్, కొదురుపాక గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.అనంతపల్లి గ్రామంలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ చేసిన అనంతరం గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు.మండల కేంద్రం బోయినపల్లిలో నూతన గిడ్డంగి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన పవర్‌లూమ్ మ్యాక్ సొసైటీ బతుకమ్మ చీరల కేంద్రాన్ని సందర్శించి నేతన్నలతో మాట్లాడారు. ప్రభుత్వం నేత కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. విలాసాగర్, కొదురుపాక గ్రామాల్లో కూడా మహిళా సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి స్థానిక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఐకేపీ మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడు చికిత్స పొందుతూ మృతి.. న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళన

కరీంనగర్ టౌన్, జూలై 18 (జనం సాక్షి)



రామడుగు మండలంలో మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ప్రమాదానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు.మృతుడి భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం.. రామడుగు మండలం షా నగర్‌కు చెందిన నెల్లి తిరుపతి (27) ఈ నెల 15న తన ఇంటి నుంచి టీజీ02 బీవీ 1638 నంబర్ గల ద్విచక్ర వాహనంపై కోటపల్లి వైపు వెళ్తుండగా, షా నగర్?కోటపల్లి మధ్యలో ఏపీ29 బీక్యూ 0799 నంబర్ గల కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిరుపతికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే మూడు రోజులుగా మృత్యువుతో పోరాడిన తిరుపతి శనివారం తుదిశ్వాస విడిచాడు.తిరుపతి మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయనకు ఆరు సంవత్సరాల కుమారుడు ఉండగా, భార్య లావణ్య ప్రస్తుతం మూడు నెలల గర్భిణి కావడం కుటుంబాన్ని మరింత విషాదంలోకి నెట్టింది.ప్రమాదానికి కారణమైన కోటపల్లికి చెందిన మేకల ప్రభాకర్రెడ్డి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టి అధికారులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.





## ప్రహరీగోడ నిర్మాణాన్ని నిలిపివేయాలని పోచారం గ్రామస్తులు తహసీల్దార్ కు వినతి

ఎడపల్లి, జూలై 18 ( జనంసాక్షి ) :

తమ గ్రామంలోని పశువులు మేసేందుకు అనువుగా ఉన్న స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేసి ప్రహరీ గోడ నిర్మాణం చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఎడపల్లి మండలం పోచారం గ్రామస్తులు మండల అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ మేరకు పోచారం సర్పంచ్ నీ రెడీ జ్యోతి రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, ఎంపీడీవో శంకర్ నాయక్ లకు వినతి పత్రం అందించారు. ఎన్నో సంవత్సరాల నుండి పోచారం గ్రామస్తులకు చెందిన పశువులు ప్రభుత్వ స్థలంలో మేతను మేయడం జరుగుతుందని అయితే కొంతమంది ఆక్రమణదారులు ఆ స్థలానికి అడ్డంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో పశువులతో పాటు గ్రామస్తులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల ప్రహరీ గోడ నిర్మాణాన్ని నిలిపివేసి నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడీ జ్యోతి రవికుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాజన్న గంగారం, కోశాధికారి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సంతోష్, జక్కు సాయన్న, చిన్న లక్ష్మయ్య, సాకలి పోశెట్టి, ఎస్ కే రజాక్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ సేవా స్ఫూర్తికి ప్రజల ప్రశంసలు

### సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు చేసిన అబ్దుల్ రజాక్ మొహమ్మద్ అక్బర్

మెట్ పల్లి, జూలై 18,(జనం సాక్షి )



పట్టణంలో విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ మెట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అబ్దుల్ రజాక్ మొహమ్మద్ అక్బర్ ఆదర్శంగా నిలిచారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద లాల్‌బహదూర్ శాస్త్రి చౌరస్తాలో గత కొన్ని రోజులుగా రోడ్డు విరిగి గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎవరూ పట్టించుకోని పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీస్ అబ్దుల్ రజాక్ మొహమ్మద్ అక్బర్ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చులతో సిమెంట్, రాళ్లు తెప్పించి ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చించి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. దీంతో వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది.అక్బర్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు అభినందిస్తూ ఆయనను ప్రశంసించారు. ప్రజా సమస్యను తన సమస్యగా భావించి స్వచ్ఛందంగా ముందుకొచ్చి పరిష్కరించడం నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని కొనియాడారు.

## బిజెపి, బి ఆర్ ఎస్, ల పై విమర్శలు గుప్పించిన ఎంపీ వంశీ కృష్ణ

వెల్గటూర్,జూలై18(జనం సాక్షి):

వెల్గటూర్ మండల కేంద్రానికి విచ్చేసిన పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ లు ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలు పెండింగ్ లో ఉన్న ఎన్ హెచ్ 63 రోడ్డు నిర్మాణ పనులకు మా పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.అయోధ్య రామ మందిరం పేరు తో ఓట్లు కొల్లగొట్టిన ప్రధాని మోదీ,భక్తులు సమర్పించిన విరాళాలు,కానుకులు విషయంలో కోట్ల రూపాయలు అక్రమంగా కాజేశారని,ఈ గోల్ మాల్ పై ప్రధాని ప్రజలకు ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. వరంగల్ ఆదిలాబాద్ లకు విమానాశ్రయ కేంద్రాలు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం,బసంత్ నగర్ కు మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ఎంపీ గా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న కారణం తోనే పక్కన పెట్టారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకం,పేదలకు సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయ వంతం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మేరుగు మురళి గౌడ్, గుండా టి సందీప్ రెడ్డి,,గంద్ర ప్రతాప్ రావు, బందెల ఉదయ్ గౌడ్ గుమ్ముల అజయ్ నక్క సురేష్ గోపతి నరేష్,బరుపటి జనార్దన్,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్.. 64 చెక్ బౌన్స్, బ్యాంకు కేసుల పరిష్కారం

కరీంనగర్ లీగల్, జూలై 18 (జనంసాక్షి)




జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కోర్టులో శనివారం చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ పర్యవేక్షణలో, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ప్రత్యేక లోక్ అదాలత్‌లో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో పరిష్కరించారు. ముఖ్యంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా 27 చెక్ బౌన్స్ కేసులు పరిష్కారమై రూ.46,87,540, అలాగే 37 బ్యాంకు కేసులు పరిష్కారమై రూ.9,71,200 విలువైన క్లెయిమ్‌లు రాజీ ద్వారా ముగిసినట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి కె. రాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు, బ్యాంకు అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొని కేసుల సత్వర పరిష్కారానికి సహకరించారు. వివాదాలను కోర్టు వెలుపల సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌లు సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## కరీంనగర్ సిద్ధార్థ విద్యాసంస్థలలో స్కూల్ లీడర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

కరీంనగర్ అర్బన్, జూలై 18 (జనంసాక్షి) :




కరీంనగర్ సిద్ధార్థ విద్యాసంస్థలలో స్కూల్ లీడర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు భగత్నగర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న రెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ధోని టీమ్, మెస్సీ టీమ్, ధ్యాన్ చంద్ టీమ్, విశ్వనాథన్ ఆనంద్ టీములకు చెందిన విద్యార్థులు కవాతు చేస్తూ, అతిథులకు గౌరవ వందనం చేసారు. స్కూల్ లీడర్స్ గా ఎంపికైనటువంటి స్కూల్ క్యాప్టన్, స్పోర్ట్స్ క్యాప్టన్ టీమ్ క్యాప్టన్ విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం సిద్ధార్థ పాఠశాల ఫౌండర్ దాసరి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం డి.ఎన్.ఆర్. స్కాలర్షిప్ పేరుతో గత సంవత్సరం అకాడమిక్ లో అత్యున్నత ప్రతిభకనబరిచిన విద్యార్థులందరికీ రూ.10,000 చొప్పున నగదు పారితోషికం, ఎక్సెల్లర్ ఐ.ఐ.టి మెరిట్ స్కాలర్షిప్, సర్టిఫికెట్, జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు,100% అటెండెన్స్ కలిగిన విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ జ్ఞాపికలను ప్రధానం చేసారు. విద్యార్థులందరినీ ఆయన అభినందిస్తూ, నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు బాధ్యతల పట్ల అవగాహన కలిగి అన్నిరంగాలలో ముందుండాలని, పాఠశాల లీడర్స్ ప్రతి విభాగంలో మిగతా విద్యార్థులందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కథలాపూర్, జూలై 18( జనం సాక్షి )



కథలాపూర్ మండల కేంద్రంలో ఎలెక్ట్రిక్ స్కూటీ పై వెళ్తున్న తీపిరెడ్డి చిన్నారెడ్డి బ/నీ రాజన్న, 70 సం: కథలాపూర్ అను వ్యక్తి నీ వెనుక నుండి ఒక వ్యక్తి వేగంగా , నిర్లక్ష్యం గా హోండా షైన్ బైక్ ను నడుపుతూ ఢీ కొట్టగా తీవ్ర గాయాలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ 23 రోజుల చికిత్స అనంతరం నేడు ఉదయం చనిపోయినాడు. మృతుడి కొడుకు పిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కథలాపూర్ ఎస్.ఐ.రవికిరణ్ తెలియజేయడం జరిగింది.



## సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ను పోలీసులు భగ్నం చేయడం సిగ్గుచేటు

**ఇందుకు నిరసనగా నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ర్యాలీ**

**నీట్ ఇతరత్రా పరీక్ష పత్రాల లీకేజ్ కు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి:పి డి ఎస్ యు డిమాండ్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18: జనంసాక్షి

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ గత 20 రోజులుగా నీట్ పరీక్ష పేపర్ లీక్, సి బి ఎస్ సి పరీక్షల అవకతవకలపై వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు దీక్షను భగ్నం చేయడం సిగ్గుచేటని ఇందుకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని పి డి ఎస్ యు నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ర్యాలీ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ తెలిపారు.ఈ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకుల వలన దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు అన్యాయం జరిగిన పదుల సంఖ్యలో విద్యార్థులు చనిపోయిన కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం బాధ్యులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం, విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాలని, ఈ దేశంలో సురక్షితమైన, నమ్మకమైన పరీక్ష వ్యవస్థను ఏర్పాటు చేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖఆజ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్, జిల్లా నాయకులు మనోజ్, నగర నాయకులు శ్రీకర్, గౌరవ్,ప్ర పసాద్,వేణు,రాజేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జోర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఆడిట్ నిర్వహణ

భీంగల్,జులై 18 (జనం సాక్షి)



భీంగల్ మండలం బెజ్జోర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఈఎస్ఎస్ ఇన్వెస్టిగేటర్ ఎం.హాసిని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు,పాఠశాల విద్య ప్రమాణాలు,ప్రయోగశాల పరికరాలు,గ్రంథాలయం, పుస్తకాల లభ్యత,కంప్యూటర్లు, క్రీడా సామగ్రి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డ్యూయల్ డెస్కులు, మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యం,తరగతి గదులు, విద్యుత్,ప్రహరీ గోడ తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లల హాజరు,పాఠశాలలో ప్రవేశాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యా బోధన,అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

## డిగ్రీ అడ్మిషన్‌కు స్పెషల్ ఫేజ్ దోస్త్ నోటీఫికేషన్ విడుదల..

**- కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా..**

**గోదావరిఖని, జనంసాక్షి:**

డిగ్రీలో అడ్మిషన్ కోసం స్పెషల్ ఫేజ్ దోస్త్ నోటిఫికేషన్ డిగ్రీ కళాశాల కమిషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మెన్ సంయుక్తంగా విడుదల చేశారు.డిగ్రీలో బీఏ.,బీకాం.,బీఎస్సీ,జాబ్ ఓరియెంటెడ్ ఏఈడీపీ కోర్సులలో ప్రవేశానికి స్పెషల్ దోస్త్ నోటిఫికేషన్ ఈ నెల 17న కళాశాల విద్యా కమిషనర్ ఏ.శ్రీదేవసేన,హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మెన్,దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి సంయుక్తంగా విడుదల చేశారు.ఈ నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటి వరకు డిగ్రీ అడ్మిషన్ కోసం రిజిస్టర్ చేసుకోని విద్యార్థులు అర్హులని తెలిపారు.రిజిస్ట్రేషన్ ఫీజును దోస్త్ కన్వీనర్ రూ.400 గా నిర్ణయించారని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 20 నుంచి మొదలై 26తో ముగుస్తుందని ప్రిన్సిపాల్ జై కిషన్ ఓఝా ఒక ప్రకటనలో తెలిపారు.20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని, 27 వ తేదీనే స్పెషల్ కేటగిరీకి చెందిన (ఎన్‌సీసీ, క్యాప్,పీహెచ్‌సీ, స్పోర్ట్స్ అండ్ ఎక్స్‌ట్రా కర్రికులర్ అక్టివిటీస్) సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందని తెలియజేశారు.30న స్పెషల్ ఫేజ్ సీటు అలోట్మెంట్ ఉంటుందని, 30,31న సీటు పొందిన కళాశాలలో..ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని,అనంతరం 31, ఆగస్టు 1వ తేదీన కన్ఫర్మేషన్ కోసం కళాశాల విద్య వారికి రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఓజా సూచించారు.

# గడిచిన 3 వారాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ 559 కేసులు

**52,80,000/- జరిమానా 31 మందికి వారం రోజులు జైలు శిక్ష విధించిన సంబంధిత కోర్టులు**

**పోలీస్ కమిషనర్ వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18: జనం సాక్షి

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 3 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 559 మంది పట్టు బడగా వారిని నిజామాబాదు , బోధన్ , అర్మూర్ కోర్టులలో హాజరు పర్చగా ఇందులో 31 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని,మిగిలిన వారికీ 52,80,000/- జరిమానా విధించనైనది. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో ఎక్కువ త్రాగి వాహనములు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరుగుచున్నది, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగముగా 29 నుండి 17 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 559 కేసుల నమోదు చేయడం జరిగింది. నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కింది గమనికలు తెలియజేయడం జరిగింది.ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనా దారులు వాహనానిక సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరు.డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును.మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడు ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు.మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికితే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు.ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును.మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడును. పైన తెలిపిన నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

# పేదల చికిత్సకు ఎల్వోసి అందజేత :అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18: జనం సాక్షి



నియోజకవర్గంలోని అవసరమైన వారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో శనివారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని గాజుల పేటకు చెందిన తోక శ్రావణ్ కుమార్ గుండె సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. అలాగే హైదరాబాదులోని బీబీనగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వేయి కోట్లతో నిర్మించి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. కావున నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు మల్కాయి మహేందర్, నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, ప్రసూన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ మార్గదర్శకాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించిన గడ్డం ఇందుప్రియ

- ఆర్భాటాలకు స్వస్తి... సేవే కాంగ్రెస్ లక్ష్యం: గడ్డం ఇందుప్రియ
- పాలాభిషేకాలు, భారీ పూలమాలలకు దూరంగా ఉండాలి: టీపీసీసీ మార్గదర్శకాలు
- ప్రజా సేవే కాంగ్రెస్ సంస్కృతి: మాజీ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ
- వనరులు వృథా కాకూడదు... పేదల సంక్షేమానికే వినియోగించాలి: గడ్డం ఇందుప్రియ

కామారెడ్డిప్రతినిధిజూలై 18 (జనం సాక్షి)



కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, సామాజిక బాధ్యత, గాంధేయ విలువలకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఇకపై పాలాభిషేకాలు, జలాభిషేకాలు వంటి ఆర్భాట కార్యక్రమాలను నిర్వహించకుండా, వాటికి అయ్యే వ్యయాన్ని పేదలు, అవసరమైన ప్రజల సంక్షేమానికి వినియోగించాలని టీపీసీసీ నిర్ణయించిందని తెలిపారు.అదేవిధంగా నాయకులకు భారీ పూలమాలలు వేయడానికి జేసీబీలు, బుల్డోజర్లు లేదా ఇతర భారీ యంత్రాలను ఉపయోగించడం పూర్తిగా నిషేధించబడిందని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సొమ్ము, వనరులను ఆర్భాటాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.నిరాడంబరత, వనరుల సంరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సేవ అనే విలువలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆచరణలో చూపించాలని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ మార్గదర్శకాలను ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఆర్భాటం కాదు... ఆదర్శం మన కాంగ్రెస్ సంస్కృతి. వృథా కాదు... సేవే మన లక్ష్యం" అనే నినాదంతో కార్యకర్తలు ముందుకు సాగాలని గడ్డం ఇందుప్రియ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిడుగు మమత, మున్సిపల్ కౌన్సిలర్లు రామ్‌శెట్టి హర్షిత, తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు రాణి, పంపరి లత, నిత్య, సుగుణ, కవిత, గీత, కాంగ్రెస్ యువ నాయకులు సయ్యద్ ఇమ్రోస్, సయ్యద్ తాహెర్, కాలనీ మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబ్బు చేరింది.. బంధం తెగింది..!



◆రక్తం పంచుకున్న కొడుకు మోసం...నీడై నిలిచిన కూతురి మమకారం..

◆కన్న కొడుకు కాటికి పంపాడు...కూతుళ్లు,అల్లుళ్లే కొడుకులై సాగనంపారు..!

◆ఆస్తి పంపకాల్లో ఆత్మీయత మాయం: హృదయవిదారక ఘటన

**తిమ్మాపూర్,జూలై 18,(జనంసాక్షి)**
ఒకటా రెండా...ఎనభై ఏళ్ల జీవితం అది.ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం ఆ దంపతులు పడిన కష్టం అంతా ఇంతా కాదు. "మా పిల్లలే మా ప్రాణం వారి సంతోషమే మా లోకం" అనుకున్నారు. ఇద్దరు కూతుళ్లు,ఒక కొడుకును అల్లారుముద్దుగా పెంచారు.కూతుళ్లకు పెళ్లిళ్లు చేశారు, కొడుకును ఒక ఇంటివాడిని చేశారు. మనవలు, మనవరాళ్లతో ఇల్లంతా కోలాహలంగా ఉంటుందని, వృద్ధాప్యం ప్రశాంతంగా సాగుతుందని ఆశపడ్డారు.కానీ,విధి ఆడిన వింత నాటకంలో ఆ వృద్ధ దంపతుల జీవితం ఒక్కసారిగా రోడ్డున పడింది.

**గౌరవెల్లి ముంపు తెచ్చిన ముప్పు...**
గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణం రూపంలో ఆ కుటుంబంపై పెద్ద దెబ్బ పడింది.ఊరు ఊరంతా ముంపునకు గురైంది.తరతరాలుగా నమ్ముకున్న వ్యవసాయ భూములు,ప్రాణాలు దాచుకున్న ఇల్లు ప్రాజెక్టులో కలిసిపోయాయి.ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందింది.కూతుళ్లకు కట్నం కింద ఇచ్చిన భూమి పరిహారం వారికి అందివ్వగా, మిగిలిన ఇల్లు,సొంత వ్యవసాయ భూమికి సంబంధించిన మొత్తం నష్టపరిహారాన్ని?"కన్న కొడుకు భవిష్యత్తు బాగుండాలి" అనే ఒకే ఒక్క ఆశతో ఆ తండ్రి కొడుకు చేతిలో పెట్టాడు.

**డబ్బు చేరగానే... రాతి గుండెగా మారిన కొడుకు..!**
లక్షల రూపాయల పరిహారం చేతికి అందడమే ఆలస్యం. ఆ కొడుకు అసలు రంగు బయట పడింది.కన్న తండ్రి రక్తం చెమటగా మార్చి సంపాదించిన ఆస్తిని అనుభవిస్తూ,అదే తండ్రిని, కన్న తల్లిని గాలికి వదిలేశాడు.ముంపు కారణంగా ఊరంతా ఖాళీ అయిపోయింది.ఊరి జనం చెట్టుకొకరు, పుట్టకొకరు, గుట్టకొకరు అన్న ట్లు చెల్లాచెదురైపోయారు.దిక్కుతోచని స్థితిలో, కట్టు బట్టలతో మిగిలిన ఆ వృద్ధ దంపతులను కన్న కొడుకు నడిరోడ్డుపై వదిలేసి మొఖం చాటేశాడు.

**ఆదర్శంగా నిలిచిన కూతుళ్లు,అల్లుళ్లు...**
కన్న కొడుకు కాలదన్నినా,తామున్నామంటూ కూతుళ్లతో పాటు అల్లుళ్లు కూడా ముందుకు రావడం ఆ వృద్ధులకు కొండంత ఆశను ఇచ్చింది.కొడుకు మోసం చేసినా,అల్లుళ్లు తమ బాధ్యతగా భావించారు.కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో ఒక అద్దె ఇల్లు తీసి,కన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు.కూతుళ్లు ,,అల్లుళ్లు కలిసి వారిని ఆఖరి శ్వాస వరకు ఎంతో ఆప్యాయంగా చూసుకుని,నేటి సమాజానికి ఒక గొప్ప ఆదర్శంగా నిలిచారు.తీవ్ర అనారోగ్యంతో బద్దం ఈశ్వర్ రెడ్డి (80) కన్నుమూతవయసు పైబడడం ఒకవైపు... ప్రాణంగా నమ్మిన కన్న కొడుకు చేసిన ద్రోహం, మోసం మనసును తీవ్రంగా గాయపరిచాయి.ఆ మానసిక వేదనే ఆయనను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. మనస్తాపంతో కొట్టుమిట్టాడిన వృద్ధుడు బద్దం ఈశ్వర్ రెడ్డి (80) గురువారం నాడు కన్నుమూశారు.

**కన్నీరు పెట్టించిన అంతిమ సంస్కారం...**
తండ్రి మరణ వార్త తెలిసినా ఆ కన్న కొడుకు హృదయం చలించలేదు.ఆస్తిని పూర్తిగా పంచుకున్న ఆ కొడుకు,కన్న తండ్రిని కడసారి చూసేందుకు కూడా రాలేదు.కొడుకు రాతి గుండెగా మారిన ఆ వేళ... ఆ కన్న కూతురే కొడుకై ముందుకు వచ్చింది. హిందూ సాంప్రదాయం ప్రకారం తండ్రి భౌతిక కాయానికి తలకొరివి పెట్టి ,కొడుకు చేయాల్సిన బాధ్యతను తానే నిర్వర్తించి తండ్రి రుణం తీర్చుకుంది.ఈ దృశ్యం అంత్యక్రియలకు హాజరైన ప్రతి ఒక్కరిచేత కన్నీరు పెట్టించింది.ఆస్తి కోసం కన్నవారిని వదిలేసే కొడుకులు ఉన్న ఈ సమాజంలో, కూతుళ్లు,అల్లుళ్లు చూపించిన ఈ మమకారం అందరి హృదయాలను కదిలించింది. కొడుకు మోసం గెలిచినా...కూతురు,అల్లుళ్ల ప్రేమ ముందు వాడు ఓడిపోయాడంటూ స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

**తల్లిదండ్రుల్లారా...మేల్కొనండి!**
ఈ కథనం కేవలం ఒక గ్రామంలో జరిగిన సంఘటన మాత్రమే కాదు...నేటి సమాజంలో అంతరించిపోతున్న మానవతా విలువలపై ఒక నిశిత విమర్శ.వయసు పైబడిన బద్దం ఈశ్వర్ రెడ్డి (80) లాంటి ఎంతోమంది అమాయక తల్లిదండ్రులు తమ సర్వస్వాన్ని కొడుకులకు ధారపోసి,చివరకు అనాథలుగా మారుతున్న ఉదంతాలు నిత్యం చూస్తూనే ఉన్నాం.?ఇది ప్రత్యేకంగా ఎవరినో ఒకరిని నిందించడానికో,ఉద్దేశించినదో కాదు...వాస్తవ సమాజంలో జరుగుతున్న దారుణ పరిస్థితులను కళ్లకు కట్టే ప్రయత్నం మాత్రమే.డబ్బు ముందు బంధాలు వెలవెలబోతున్న ఈ రోజుల్లో, కొడుకు మోసం చేసినా... కూతుళ్లు,అల్లుళ్లు చూపించిన ఆదరణే ఆ వృద్ధుడికి ఆఖరి శ్వాస వరకు నీడను ఇచ్చింది.ఇప్పటికైనా తల్లిదండ్రులు వాస్తవాలను గ్రహించి,భావోద్వేగాలకు లోనవకుండా తమ భవిష్యత్తు గురించి జాగ్రత్త పడతారని ఆశిద్దాం.



## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి కాయితి వనితకు పీహెచ్.డి పట్టా.,

**మేడిపల్లి, జూలై 18 (జనంసాక్షి):**
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన కాయితి వనిత ఉస్మానియా విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (స్వయంప్రతిపత్తి), ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో " నోవెల్ త్రీఫేస్ మల్టీ లెవెల్ ఇన్వెర్టర్ తోపోలజీ యూజింగ్ సిక్ మోసఫిట్స్ ఫర్ గ్రిడ్ కనెక్టెడ్ అప్లికేషన్ " అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్ డి పట్టాను విజయవంతంగా పొందారు.ఈ పరిశోధనను ప్రొఫెసర్ ఎం. చక్రవర్తి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ సహ పర్యవేక్షణలో పూర్తి చేశారు. పీహెచ్.డి వైవా-వోస్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అధ్యాపకులు మరియు గ్రామస్థులు కాయితి వనితకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్-1 డిపో నుంచి అరుణాచలం, రామేశ్వరం తీర్థయాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు



**కరీంనగర్ టౌన్, జూలై 18 ( జనం సాక్షి)**
టీజీఎస్ఆర్టీసీ కరీంనగర్-1 డిపో ఆధ్వర్యంలో భక్తుల కోసం అరుణాచలం?రామేశ్వరం తీర్థయాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీమతి ఐ. విజయ మాధురి తెలిపారు. జూలై 25 (శనివారం) సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుంచి ఈ ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని పేర్కొన్నారు.ఆరు రోజులపాటు సాగే ఈ ఆధ్యాత్మిక యాత్రలో భక్తులు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం, కంచీపురంలోని రెండు ప్రముఖ దేవాలయాలు, శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి ఆలయం, మదురై మీనాక్షి అమ్మవారి ఆలయం, రామేశ్వరం శ్రీ రామనాథస్వామి ఆలయం, పౌర్ణమి రోజున అరుణాచలేశ్వరం స్వామి ఆలయం, అలాగే జోగులాంబ శక్తి పీఠాన్ని దర్శించుకునేలా యాత్రను రూపొందించినట్లు తెలిపారు. అనంతరం జూలై 30 (గురువారం) సాయంత్రానికి కరీంనగర్‌కు తిరిగి చేరుకుంటుందని వెల్లడించారు.ఈ యాత్రకు పెద్దలకు రూ.6,600, పిల్లలకు రూ.4,950గా చార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.భక్తులు ముందస్తుగా తమ సీట్లను రిజర్వు చేసుకోవాలని సూచిస్తూ, మరిన్ని వివరాల కోసం 7382849352, 90634 01868, 9959225920 నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ శ్రీమతి ఐ. విజయ మాధురి కోరారు. ఈ ప్రత్యేక తీర్థయాత్రను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

## టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూలై 18 (జనంసాక్షి) :**
తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శనివారం రోజు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ చర్యలు తదితర పలు ముఖ్యమైన అంశాల పై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు గుర్తింపు పొందిన బ్యాంకుల ద్వారా రూ.1.20 కోట్ల ప్రమాద బీమా సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టడం, అలాగే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందుబాటులోకి తీసుకురావడం పట్ల తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా తరఫున ధన్యవాదాలు తెలిపారు. హెల్త్ కార్డు అమలులో మరింత మెరుగుదల అవసరమని, హెల్త్ కార్డు ద్వారా ఆసుపత్రుల్లో చేరే సేవలతో పాటు, ఔట్‌పేషెంట్ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా అవసరమైన బ్రాండెడ్ మందులను ఉద్యోగులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల తెలంగాణ ఎన్జీవోల సంఘం నుంచి ఇతర జిల్లాలకు బదిలీ పై వెళ్లిన సంఘ నాయకులు, సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఇతర ఆర్థిక, సేవా సంబంధిత సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలన్నీ దశలవారీగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగుల గొంతుకగా నిలుస్తున్న 'ఉద్యోగుల గోంతుక' పత్రిక బలోపేతం కోసం ప్రతి కార్యవర్గ సభ్యుడు తప్పనిసరిగా రూ.5,000 లైఫ్‌టైమ్ మెంబర్‌షిప్ పొందాలని కోరారు. అలాగే రూ.2,000 మెంబర్‌షిప్ తీసుకున్న సభ్యులకు 3 సంవత్సరాల పాటు పత్రికను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు కీలక పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కి, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ కి, తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఎన్జీవోల జిల్లా సంఘం కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా చైర్ పర్సన్ ఇరుమల్ల శారద, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, గంగాధర అధ్యక్షులు కామ సతీష్ , కార్యదర్శి గిరిధర్ రావు, జిల్లా నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఐదవ తరగతిలో ఐదు సీట్లు ఖాళీలు




**బోధన్, జూలై 18 (జనంసాక్షి ) :**
బోధన్ పట్టణ శివారులోని పాండుఫారంలో గల పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం లో 2026 -2027 సంవత్సరంకు గాను ఐదవ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నట్లు కేంద్రీయ విద్యాలయం అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 23వ తేదీ లోపు కేంద్రీయ విద్యాలయంలో తమ పిల్లల పూర్తి వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారాలను అందించాలని వారు కోరారు. అప్లికేషన్ ఫారాలు కేంద్రీయ విద్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయం అధికారులు వివరించారు.




# నిరుద్యోగులు ఉద్యోగం లేక వలస వెళ్తున్నారు :శీలం స్వామి

**ముస్తాబాద్ జులై 18 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో యూత్ నాయకులు కేటీఆర్ పిలుపుమేరకు సరూర్ నగర్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి మాట్లాడుతూ యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ యువతను నమ్మించి నిరుద్యోగుల ఓట్లు వేయించుకొని ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నిటిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావాలని సరూర్ నగర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరవుతున్న యువ సంగ్రామ సదస్సు కు మండలం నుండి అధిక సంఖ్యలో తల్లి వెళుతున్నాం కాంగ్రెస్ పార్టీకి బుద్ధి రావాలి అటు రైతులను, ఇటు నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు గ్రామాలలో వర్షాలు లేక రైతులు తల్లడిల్లిపోతు నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగులు ఇవ్వక వలస వెళ్తున్నారు. సమస్యలను వెంటనే గమనించాలి కాంగ్రెస్ ప్రభుత్వం లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో , యూత్ సీనియర్ నాయకుడు రాచమడుగు సంతోష్ రావు, యూత్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, విద్యార్థి వింగ్ మండల అధ్యక్షుడు యండి. నవాజ్, నరేష్, పల్లె ఆనంద్, శ్రీనివాస్, చందన అంజి, వంగురి దిలీప్, వెంకటేష్, రాజు, మనీష్, తదితరులు తరలివెళ్లారు.

# విద్యతోపాటు మంచి పౌష్టిక ఆహారం అందించాలి విద్యార్థులకు



**ముస్తాబాద్ జులై 18( జనం సాక్షి)**
పోతుగల్ బాలికల ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయురాలు రేష్మా సుల్తానా ఆధ్వర్యంలోఏర్పాటు చేయటంజరిగింది. కార్యక్రమానికి ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ ఏ ఏ పి సి చైర్మన్ వరి జ్యోతి హాజరుకావటం జరిగినది. ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టిక ఆహారం అందించాలని స్కూల్ కి సంభందించి మౌళిక వసతులు గ్రామ సర్పంచ్ గారు మరియు పాలకవర్గం అన్నిరకాల సహాయాసహకారాలు అందిస్తామని ప్రతి నెల మూడో శనివారం తప్పకుండా ఇట్టి మీటింగ్ కి తల్లితండ్రులు రావాలని కోరడం జరిగింది. అలాగే స్కూలు ఆవరణలో విద్యార్థినిలు ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి వద్ద విద్యార్థినిలు తయారు చేసుకొచ్చిన వివిధ రకాల ఆహారాలను రుచిచూడటం జరిగింది, పిల్లలు తయారుచేసిన ఆహారంలో మంచి పోషకవిలువలు ఉన్నాయని వారిని అభినందించటం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిల తల్లితండ్రులు పాల్గొనటం జరిగింది

# సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి:ఎస్సై జ్యోతి

ముస్తాబాద్ జులై 18 (జనం సాక్షి)
మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్ఛేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని స్థానిక ఎస్సై జ్యోతి మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు. మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై జ్యోతి మాట్లాడుతూ జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్ఛేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు పోలీసుల తరఫున ప్రశంసాపత్రం అంద జేయడం జరుగుతుందన్నారు.



సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని , తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టార్ లలో ఎక్స్ఛేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయించాలని, తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచించారు. ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై తెలిపారు. అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికావరిలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం,రాష్టంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియత్రించవచ్చని తెలిపారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే , సి ఈ ఐ ఆర్, పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.



# ఎస్ ఐ ఆర్,ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన 12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్

సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) :
సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించి బి ఎల్ ఓ,ల ద్వారా మీకు ఫామ్స్ అందనట్లయితే ఫామ్స్ అంది అట్టి ఫామ్స్ ను బి ఎల్ ఓ లకు అందించని వారు ప్రభుత్వం విధించిన గడువు త్వరలోనే ముగియనున్నందున,ఆదివారం, 12వ వార్డు పరిధి రాజమాత గుడి సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రత్యేక శిబిరంలో 199 మరియు 200 లకు సంబంధించిన బూతు లెవల్ అధికారులు మీకు అందుబాటులో ఉంటారని,అట్టి ఫామ్స్ ను నింపడానికి వాలంటీర్లు కూడ ఉదయం.9.30.నుండి 4. గంటల వరకు అందుబాటులో ఉంటారని,మీరు ఓటరుకు సంబంధించిన ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను తీసుకు రావాలని వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ కోరారు.

# ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు మర్యాదపూర్వకంగా కలిసిన చిలుక సతీష్ కుమార్

సుల్తానాబాద్,జూలై 18(జనంసాక్షి) : మండలంలోని తొ గర్రాయి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిలుక సతీష్ కుమార్, కనుకుల సింగిల్ విండో చైర్మన్ గా నూతనంగా నియామకం కావడంతో,శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవి జయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. చిలుక సతీష్ కుమార్ ను విజయ రమణారావు, ప్రకాష్ రావు,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిలుక సతీష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి కట్ట పెట్టినందుకు విజయ రమణారావు కు చిలుక సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చిలుక సతీష్ కుమార్ స్పష్టం చేశారు.



# కీ.శే.ఆకినపల్లి వెంకటలక్ష్మి చూపు సజీవం

- నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపు
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
- నేత్రాలను సేకరించిన వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు కరీంనగర్

**జమ్మికుంట, జులై 18 (జనం సాక్షి):**
జమ్మికుంట పట్టణం లోని పాత గ్రేయిన్ మార్కెట్ రోడ్ నివాసి అయిన ఆకినపల్లి వెంకటలక్ష్మి 70 శనివారం రోజున ఉదయం 7 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్ సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు కు సమాచారం అందించడంతో వారు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో నేత్రాలను సేకరణ చేసి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్ కు పంపించారు. కీర్తిశేషులు ఆకినపల్లి వెంకట లక్ష్మినేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త అకినపల్లి కాశీ విశ్వనాథ్. కుమారులు,కోడళ్ళు,కిషోర్ కుమార్-భాగ్యలక్ష్మి,కిరణ్ కుమార్-హర్షితలకు అలాగే కుటుంబ సభ్యులకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,చిటి కేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్,చిదురాల శ్రీనివాస్,వంగల రమేష్ , గారలకు సదాశయ ఫౌండేషన్ జాతీయ



అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,( పచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



# దళితులకు రక్షణ కల్పించండి

**- ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఆల్ సంఘాల ఐక్యవేదిక విన్నపం**

**పెద్దపల్లి,జూలై 18(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లాలో దళితులపై పెరుగుతున్న దాడులు,భూకబ్జాలు,సామాజిక వివక్ష, అధికారుల నిర్లక్ష్యంపై ఆల్ సంఘాల ఐక్యవేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాటకుల మహేష్ నాయకత్వంలో బాధితులు మరియు సంఘాల ముఖ్య నాయకులు శనివారం పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి,సమగ్ర వినతి పత్రంతో పాటు క్షేత్రస్థాయిలో జరుగుతున్న అన్యాయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.జిల్లాలో చోటుచేసుకుంటున్న ఆలయ ప్రవేశ నిషేధాలు,కుల బహిష్కరణలు,భూ సమస్యలు,దళితులపై జరుగుతున్న హత్యల వంటి తీవ్రమైన అంశాల పట్ల స్థానిక పోలీస్ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, దీనివల్ల బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,ఆది జాంబవంతు అరుంధతి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి పాపయ్య,మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి,గుల్ల రాజు,కవ్వంపల్లి దుర్గయ్య, బొంకూరి సుభాష్,సలగంటి రామలక్ష్మి, ఉండింటి ప్రభాకర్,రామిల్ల శారద, బోసెల్లి మహేష్,కృష్ణ,వీరయ్య,శంకరయ్య,మల్లేశం,బోధలు,మదెల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతి కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- తుర్కల మద్దికుంట ఎంపీపీ ఎస్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జూలై 18(జనంసాక్షి) : విద్యార్థుల విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల కంటే మెరుగైన ప్రతిభ కనబరుస్తారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్దికుంట ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని పాఠశాలలో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రుల బాధ్యతలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తుర్కల మద్దికుంట ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన మౌలిక వసతుల పనులన్నింటినీ రానున్న ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.తల్లిదండ్రుల సంపూర్ణ సహకారం లభిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ.జి శారద ,జి.సి.డి.ఓ. కవిత, సర్పంచ్ రాజయ్య,ఉప సర్పంచ్ ముత్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల నరేష్,వార్డ్ సభ్యులు, కొండ సరిత రమేష్-- యాదవ్, వేల్పుల శ్రీనివాస్,ప్రభాకర్,అశోక్ ,సల్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజు లత,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,తదితరులు, పాల్గొన్నారు.





## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సహకారం

**మేడిపల్లి,జులై 18 (జనంసాక్షి):**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆచి నరసింహ చారి ఆధ్వర్యంలో నిర్మాణాన్ని చేపట్టారు. ఇట్టి నిర్మాణానికి తమ వంతు సహకారంగా చేపూరి నాగరాజు మమత, పోతు గణేష్, సురకంటి ప్రతాపరెడ్డి కృప రాణి లు వేణుగోపాల స్వామి గుడికి విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆచి నరసింహ చారి మాట్లాడుతూ వేణుగోపాల స్వామి ఆలయాన్ని పునర్నిర్మించడానికి దాతల నుండి మంచి స్పందన వస్తుందని అలాగే ఈ దైవ కార్య కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు (దాతలు) గా శ్రీ వేణుగోపాల స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# విద్యార్థులకు రక్త వర్గాలపై అవగాహన

**ప్రయోగాత్మకంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ**

**రాయికల్ జనంసాక్షి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము ప్రతి నెల మూడో శనివారము "నో బ్యాగ్ డే" సందర్భంగా రాయికల్ పట్టణంలోని శ్రీని పాథలాజికల్ ల్యాబొరేటరీలో ప్రగతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 9వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్రంలో భాగమైన రక్త వర్గాలు (బ్లడ్ గ్రూప్స్ ) అంశంపై ప్రయోగాత్మక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్ నిపుణులు విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి, వారి వారి బ్లడ్ గ్రూప్‌ను నిర్ధారించి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...విద్యార్థులకు పాఠ్యాంశాలను కేవలం తరగతి గదికే పరిమితం చేయకుండా ప్రత్యక్ష అనుభవం ద్వారా బోధించడం వల్ల అంశంపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వైద్య రంగంపై ఆసక్తిని కూడా పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ల్యాబ్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు రక్త వర్గాల ప్రాముఖ్యత, రక్తదాన అవసరం, అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ గ్రూప్ తెలుసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వర్షాధార పంటలవైపు రైతులు మళ్లాలని సూచన

**పంటల పైన ఎల్నినో ప్రభావం పెద్దగా ఉండదని ముత్తారం వ్యవసాయ అధికారి అనూష వెల్లడి..**

**ముత్తారం జూలై 18(జనంసాక్షి)**

వర్షాకాలం సీజన్‌లో రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష సూచించారు. శనివారం మైదంబండ,అడవిశ్రీరాంపూర్, మచ్చుపేట,పారుపల్లి, పోతారం గ్రామాలలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్నినో ప్రభావంతో ఈసారి సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఆమె వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఎల్నినో ప్రభావం తగినంత చూపదు. అయినా రైతులు జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా సజ్జ, జొన్న, పెసర, కందులు వంటి ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవడం మంచిది" అని అన్నారు.నీటి పొదుపు పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. పంటల బీమా తప్పనిసరిగా చేసుకోవాలని కూడా కోరారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఏ సందేహమున్నా రైతులు ఏఈఓలను సంప్రదించాలని అనూష చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,సర్పంచ్ లు అన్నపూర్ణ, సంపత్, ఊట్ల చరణ్, జ్యోతి ఏఈఓలు శశిధర్, మనీషా,శ్రీలేఖ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రమణమూర్తిపై దాడిని ఖండిస్తూ కరీంనగర్‌లో నిరసన

**దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కరీంనగర్ టౌన్, జూలై 18, (జనంసాక్షి)**

విజయ విహారం పత్రిక వ్యవస్థాపకుడు, జై భారత్ జాతీయ అధ్యక్షుడు రమణమూర్తిపై టీవీ డిబేట్ సందర్భంగా జరిగినట్లు పేర్కొన్న దాడిని ఖండిస్తూ శనివారం కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో కేవీపీఎస్, జై భారత్, యూసీఐడీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, జై భారత్ జిల్లా అధ్యక్షుడు దండు అంజయ్య మాట్లాడుతూ భావ ప్రకటనా స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలను హింసతో కాకుండా చర్చల ద్వారా ఎదుర్కోవాలని, ప్రజాస్వామ్యంలో విమర్శలను సహించే సంస్కృతి పెరగాల్సిన అవసరం ఉందన్నారు.రమణమూర్తిపై జరిగిన ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రచయితలు, పాత్రికేయులు, కళాకారులు, మేధావులు భయాందోళనలు లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని కోరారు.సమాజంలో మత విద్వేషాలు, హింస, అసహనం పెరగకుండా ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించాలని, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవం, శాంతి, సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మతం పేరుతో ద్వేషాన్ని ప్రోత్సహించే చర్యలను అరికట్టి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు కండె రాజు, దుర్గం ప్రస్నేష్ కుమార్, గొల్లపల్లి లచ్చయ్య, కొండ సురేష్, క్యాదాసి కుమార్, జై భారత్ నాయకులు కే. రాజమల్లు, జీవన్, యూసీఐడీ నాయకులు ఎండి హుస్సేన్, ఎస్కే గౌస్ సయ్యద్, జవీద్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వాసవి స్కూల్‌లో ఘనంగా వరల్డ్ ఎమోజీ డే - యెల్లో డే వేడుకలు

పెద్దపల్లి,జూలై 18(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వాసవి స్కూల్‌లో శనివారం వరల్డ్ ఎమోజీ డే మరియు యెల్లో డే వేడుకలను విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనికతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమోజీల ద్వారా భావోద్వేగాలను ( ఫీలింగ్స్ అండ్ ఎమోషన్స్) ఎలా వ్యక్తపరచాలో, అలాగే పసుపు రంగు ఆనందం, ఉత్సాహం, ఆశావాదం మరియు సానుకూలతకు ప్రతీక అని వివరించారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగు పండ్లు, వస్తువులతో వివిధ సరదా కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయులు కృష్ణవేణి, సౌమ్య, సమ్రీన్, అంజలి, ప్రిన్సీ, నోరిన్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# కారుతో ఢీ కొట్టి యువకుడి మృతికి కారణమైన సర్పంచ్ భర్త

**- నిన్నటి వరకు బేరమాడి నేడు ప్లేట్ ఫిరాయింపు**

**-దిక్కున్న చోట చెప్పుకోండి అన్న బిజెపి నాయకుడు మేకల ప్రభాకర్ యాదవ్**

**-మృతదేహంతో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తుల ధర్నా**

**రామడుగు(జనంసాక్షి):**

కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ నిరుపేద యువకుడిని సర్పంచ్ భర్త కారుతో ఢీ కొట్టి యువకుడి చావుకు కారణమైన సంఘటన రామడుగు మండలం కోరుటపల్లి గ్రామంలో జరిగింది. రామడుగు మండలం కోరటపల్లి గ్రామానికి చెందిన నెల్లి తిరుపతి (30) కూలి పనులు చేసుకుంటూ తన భార్య నాలుగేండ్ల కొడుకులు పోషించుకుంటూ జీవిస్తున్నాడు. ఈనెల 15వ తేదీ బుధవారం కూలి పనులు నిర్వహిస్తూ మధ్యాహ్నం కుర్రపల్లి తన నివాసానికి వచ్చి భోజనం చేసి తిరిగి కూలి పనులకు వెళ్తుండగా కొరటపల్లి షా నగర్ గ్రామాల మధ్య షా నగర్ నుండి వోక్స్వాగన్ కారులో వస్తున్న కొటేపల్లి సర్పంచ్ భర్త మేకల ప్రభాకర్ యాదవ్ కారును అతివేగంగా నడుపుకుంటూ వచ్చి ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నెల్లి తిరుపతిని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే సమీపం పొలాల్లో పనిచేస్తున్న గ్రామస్తులు అంబులెన్స్ కాల్ చేసి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహించారు కాగా తలకు తీవ్ర గాయాలైన తిరుపతి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు దీంతో కోపోద్రిక్తులైన మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని అంబులెన్స్ లో కొరటపల్లికి తరలించి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు భారీ సంఖ్యలో ఆందోళనచే పెట్టారు విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రాజు తో పాటు చొప్పదండి గంగాధర ఎస్ఐలు నరేష్ రెడ్డి వంశీకృష్ణ ఆందోళన జరుగుతున్న చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను మొహరింపజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పేర్కొంటూ ఒక నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కు కరువైయాడని దీంతో ఆ కుటుంబం





రోడ్డున పడ్డదని నిన్నటి వరకు రెండు లక్షలు మూడు లక్షలు ఆశ చూపిన సర్పంచ్ భర్త ప్రభాకర్ యాదవ్ ఏం చేసుకుంటారో చేసుకోండి అని మీ దిక్కున చోట చెప్పుకోండి అని బాధితులను బెదిరించాదని ఆరోపించారు. తక్షణమే బాధిత కుటుంబానికి సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామస్తుల పేర్కొన్నారు కాగా గంటన్నరకు పైగా ఆందోళన చేపట్టిన గ్రామస్తులు పోలీసుల జోక్యంతో ఆందోళన విరమించి తిరుపతికి అంత్యక్రియలు నిర్వహించారు.

# చిలుక సతీష్ మనోడు,మన ఆత్మీయుడు

**- ఎన్ని పదవులు ఇచ్చిన తక్కువే**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు**



**సుల్తానాబాద్, జూలై 18(జనంసాక్షి) :** చిలుక సతీష్ మనోడు, మన ఆత్మీయుడు, ఎన్ని పదవులు ఇచ్చిన తక్కువే. నమ్మకంతో పనిచేస్తాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కితాబ్ ఇచ్చాడు. కనుకుల గ్రామ సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చిలుక సతీష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సుల కోసం వెళ్లగా, అభినందించి శాలువాతో ఘనంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరామనారావు సత్కరించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓటమిపాలైన, అధైర్య పడకుండా తనతో ఉన్నాడని స్పష్టం చేశారు. నా కష్ట నష్టాల్లో తోడుగా ఉన్న వారిని ఎవరిని మర్చిపోనని ఈ సందర్భంగా విజయ రమణారావు స్పష్టం చేశారు. రాజకీయాలు వేరు ఆత్మీయ అనుబంధాలు వేరని తెలిపారు. చిలుక సతీష్ వంటి సుశిక్షితుడైన, కార్యకర్త ఉండడం అదృష్టంగా భావిస్తానన్నారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు తో పాటు తదితరులు ఉన్నారు.

# రాజమౌళికి డాక్టర్ బీఅర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్-2026..

అంతర్గాం, జనంసాక్షి:

పెద్దపల్లి జిల్లా..పాలకుర్తి మండలం ఎల్కలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న స్కౌట్ మాస్టర్ అక్కపాక రాజమౌళికి డాక్టర్ బిఅర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్–2026 కు స్టార్టప్ శిక్షా ఫౌండేషన్, న్యూఢిల్లీ సామాజిక సేవా సంస్థ నిర్వాహకులు ప్రశంస పత్రం, మెమెంటో ను అందించారు.సమాజ నిర్మాణం, జాతీ నిర్మాణం, విద్యార్తులకు వృత్తి పరమైన అత్యుత్తమ సాధనలో విశిష్ట కృషి, అంకితభావం,నిరంతర సేవకు గుర్తింపుగా ఈ సత్కారం అందించారు.అసాధారణ ప్రయత్నాలు,సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాలు, సమాజంపై ఆయన చూపించిన సానుకూల ప్రభావం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమానత్వం సాధికారత,న్యాయం అనే దూరదృష్టి ఆదర్శాలను ప్రతిబింబించాయని నిర్వాహకులు తెలిపారు.ఆయన అంకితభావాన్ని గౌరవిస్తూ..ప్రశంసిస్తూ అంబేద్కర్ స్టార్ట్ ఆఫ్ శిక్షా ఫౌండేషన్,న్యూఢిల్లీ సామాజిక సేవా సంస్థ నిర్వాహకులు ఈ ప్రశంసాపత్రాన్ని అందజేసినట్టు తెలిపారు.అవార్డు రావడం పట్ల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ రాజమౌళిని అభినందించారు.

# నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎన్నారై..

గోదావరిఖని, జనంసాక్షి:

అమెరికాకు చెందిన ఎన్నారై హర్కర ప్రసాదరావు పెద్దపల్లి జిల్లాలోని రాగినేడులో శ్రీస్వయంభూ నాగలింగేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీనాగలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను పూర్తిచేసిన అనంతరం స్వామికి రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్మించబడి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శ్రీనాగలింగేశ్వర స్వామి సన్నిధానం ప్రశాంతమైన వాతావరణంతో శోభాయమానంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.తొలిసారిగా ఈ దేవాలయాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వరశర్మ,గ్రామ సర్పంచ్ సోమాకుమార్,ఉప సర్పంచ్ గుమ్మడి విజయ, దేవాలయ నిర్మాణ కర్త కోలేటి దామోదర్,కోలేటి శ్రీనివాసులు ఎన్నారై ప్రసాద్‌రావుకు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువతో సత్కరించి దేవాలయ చిత్రపటాన్ని బహుకరించారు.

# ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నాగన్న సంతాప సభ..

గోదావరిఖని, జనంసాక్షి: ఈనెల 3వ తేదీన అనారోగ్యంతో మరణించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అరుణోదయ నాగన్న సంతాప సభ తిలక్‌నగర్ ఐఎఫ్టియు ఆఫీసులో శనివారం నిర్వహించారు.ఈ సంతాప సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేల్లి కృష్ణ పాల్గొని నాగన్న చిన్ననాటి నుండి విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై కళా రంగంలో ఆట పాటలతో ప్రజలను, రైతు కూలీలను, కార్మికులను ఐక్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు.ఏఐఎఫ్‌టియు రాష్ట్ర కోశాధికారి జి.రామన్న మాట్లాడుతూ నాగన్న మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అంటూ విప్లవ జోహార్లు అర్పిస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు నాయకులు ఎం.రామస్వామి.ఐఎఫ్టియు నాయకులు సిహెచ్.ఐలయ్య,ఎండీ ఖాసీం,రాయపోషం,సిహెచ్ ప్రశాంత్, నరసయ్య,ముత్తన్న,రమేష్,బి.రామ్‌చందర్,తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు డ్యూటీ అధికారులు పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలి..

## - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ..



**గోదావరిఖని, జనంసాక్షి:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీసు అధికారులతో శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోర్టు విధుల నిర్వహణ, కేసుల పురోగతి,శిక్షల శాతం పెంపు,సాంకేతిక సమస్యలు,సాక్షుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కోర్టు విధులకు సంబంధించిన ప్రతి పనిని నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.విధుల నిర్వహణలో ఎదురయ్యే పరిపాలనా లేదా సాంకేతిక సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రతి అధికారి తన పనితీరును మరింత మెరుగుపర్చుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. సమన్లు,బెయిలు మంజూరు కాని అరెస్టు వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూలు), ఇతర వారెంట్ల అమలు,కోర్టుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సాక్షులను కోర్టుకు సకాలంలో హాజరుపరిచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.సాక్షులకు కోర్టు ప్రక్రియపై ముందస్తు అవగాహన కల్పించి, వారు ధైర్యంగా,స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. విచారణ సమయంలో అనవసర గందరగోళానికి గురికాకుండా వారికి ధైర్యం చెప్పి,న్యాయ ప్రక్రియపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి కేసులో శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమయపాలన, నాణ్యమైన దర్యాప్తు,సమర్థవంతమైన కోర్టు నిర్వహణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని సీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రతి నెల గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.

విధి నిర్వహణలో విశేష కృషి చేసి అనంతరం బదిలీపై వెళ్లిన అధికారుల దర్యాప్తు చేసిన కేసుల్లో తర్వాత శిక్షలు విధించబడినా, సంబంధిత అధికారుల సిఫారసు మేరకు వారికి కూడా గుర్తింపు, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శిక్షల శాతాన్ని పెంచడం,ప్రతి కేసును సకాలంలో పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు సమర్థవంతమైన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలకపాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బందిని పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) కె.శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు,ఎస్ఐ వినీత,కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

